ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
ఆదివారం | జూన్ 14, 2026 | సంపుటి : 7 | సంచిక : 15 | పేజీలు : 2

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

◆ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

2లో



## హై అలర్ట్‌గా ఉండండి



◆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్, ఆయుధం:** హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని అధికార యంత్రాంగం హై అలర్ట్ తో ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్, వాటర్ బోర్డ్, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోర్ అర్బన్ రీజియన్ ప్రత్యేక కార్యదర్శి తో సహా సీనియర్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాలు కురిసిన సందర్భాల్లో నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు సత్వరం తీసుకోవాలని చెప్పారు. వర్షాలపై వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ముందస్తు ప్రణాళికతో రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా బృందాలను మోహరించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.





## బాలల అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

**హనుమకొండ, ఆయుధం:** బాలల అక్రమ రవాణా నివారణపై హనుమకొండ సుబేదారి ప్రాంతంలో అభ్యుదయ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ... బాలల అక్రమ రవాణా ఒక తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం బాలల సంక్షేమం, రక్షణ, నాణ్యమైన విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి బాలల భద్రత, విద్యాభివృద్ధి, వారి భవిష్యత్ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలు, స్నేహితులు, వారి కదలికలపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. తమ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించే గుర్తు తెలియని వ్యక్తుల గురించి వెంటనే స్థానిక పోలీసులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలు, జూనియర్ కళాశాలల సేవలను బాలురు మరియు బాలికల విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు, సామాజిక కార్యకర్త ఎం.డి. ఇక్బాల్ పాషా, షేర్ ఎన్జీఓ కమ్యూనిటీ అవుట్ రీచ్ వర్కర్ జమున పాల్గొన్నారు. బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలల అక్రమ రవాణా నిర్మూలనకు సమాజమంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.




## ఆర్‌బీఐ వడ్డీరేట్లు పెరగొచ్చు!

**జాతీయం, ఆయుధం:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు భారత్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. యుద్ధం ప్రారంభం నాటి నుంచే ద్రవ్యోల్బణ భయాలు ముసురుకోగా.. ఇప్పుడు ఆ ఎఫెక్ట్ నేరుగా కనిపిస్తోంది. ఆహారం, ఇంధన ధరలు పెరిగాయి. దీనికి తోడు ఎల్‌నినో మరింత ప్రభావం చూపనుంది. దేశంలో ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువ ఉండొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. దీంతో ఇప్పటికే మండిపోతున్న ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

2లో

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి డాక్టర్ వన్నాల ఘన స్వాగతం

**హైదరాబాద్, ఆయుధం:**

సికింద్రాబాద్ లో జరిగిన "intellectual సమావేశం'లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు బేగంపేట విమాశ్రయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ స్వాగతం పలికి అనంతరం శాలువాతో సత్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. కాగా, వెంకట రమణ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాజ్య సభ సభ్యులు లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## 'షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు '



**హైదరాబాద్, ఆయుధం:** మహిళలను చులకన చేస్తూ సీనియర్ నేత షబ్బీర్ అలీ మాట్లాడటం విచారకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ వ్యవహారంలో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఏడాది క్రితం మాట్లాడిన ఆడియో బయటకు వచ్చిందన్నారు. తన ఆస్తులు, వ్యక్తిత్వం ఏంటో నిజామాబాద్ ప్రజలకు తెలుసన్నారు.
మీనాక్షీ నటరాజన్ విషయంలో భాజపా తీరు అప్రజాస్వామికమని విమర్శించారు. ''మనది ప్రజాస్వామ్య దేశమా? నియంత దేశమా? మీనాక్షీ నటరాజన్‌కు ఆ కేసుకు అసలు సంబంధమే లేదు. ఆమెపై ఎఫ్ఐఆర్, కేసు నమోదు కాలేదు. కేవలం నోటీసు మాత్రమే వచ్చింది. రాజ్యసభలో బలం పెంచుకోవాలని భాజపా కుట్ర చేసింది. ఓటు చోరీతోపాటు.. ఇప్పుడు సీటు చోరీ చేసింది'' అని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.

## హనుమకొండ రెడ్ క్రాస్‌కు ద్వితీయ స్థానం

2లో

◆ ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి అవార్డులు


ప్రపంచ రక్తదాత దినోత్సవం (జూన్ 14) సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి రక్తదాన అవార్డుల్లో హనుమకొండ జిల్లా విశేష ప్రతిభ కనబరిచింది. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, అత్యధిక రక్త సేకరణ, రక్తదాతల భాగస్వామ్యం వంటి విభాగాల్లో హనుమకొండ జిల్లాకు చెందిన సంస్థలు, అధికారులు, స్వచ్ఛంద రక్తదాతలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ రక్తకేంద్రం మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ వెల్లడించింది.



## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

◆ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ డి.రాంకుమార్

**హనుమకొండ, ఆయుధం:** ప్రతి ఉద్యోగి తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణ, తమ పరిధిలోని ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా చూడాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన బాలసముద్రంలోని వడ్డెర కాలనీ, వడ్డేపల్లి మిడిదొడ్డి కాలనీ అంగన్వాడి సెంటర్, ఎస్బిహెచ్ కాలనీలో నిర్వహిస్తున్న అవుట్ రీచ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని, వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారి దగ్గర అందుబాటులో ఉన్నటువంటి వ్యాక్సిన్ లను, వ్యాక్సిన్ భద్రపరిచే విధానం.. అలాగే వారు వ్యాక్సిన్ ఇస్తున్న తీరును గమనించారు. మాతా శిశు సంరక్షణ కార్డు లో తల్లికి బిడ్డకు అందిస్తున్న అన్ని సేవలు వివరాలను సరిగా నమోదు చేయాలని, వ్యాక్సిన్ డ్యూలిస్ట్ ప్రకారం అందరికి సమాచారం అందించాలని అన్నారు. ఎంసిపి కార్డ్ లో వివరాలు సరిగా నమోదు చేయని ఏ ఎన్ యం లను మందలించారు. అలాగే అక్కడికి వచ్చినటువంటి తల్లులతో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.
వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఓపిక, ఇతర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను మరియు సాధించిన ప్రగతిని ఆయన సమీక్షించారు. మెడికల్ స్టోర్, వ్యాక్సిన్ భద్రపరిచే విధానాన్ని ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు మరియు సూపర్వైజర్లు సిబ్బందికి అవసరమైనటువంటి సూచనలు అందిస్తూ వారి పనితీరును మెరుగుపరిచేలా, రికార్డుల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. శనివారం 53 మందికి సేవలందించామని 6 గురికి 20 దోసులు వాక్సిన్ ఇవ్వడం జరిగిందని వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక డిఎంహెచ్ఓ కు వివరించారు. వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజనలు పాల్గొన్నారు.





## సింగరేణిలో 'బొగ్గు మాయం'పై విచారణ జరిపించండి

### రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆయుధం:** సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. "సింగరేణి నుంచి దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలి" అని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

◆ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

◆ వీవో, జీపీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన

**హన్మకొండ, ఆయుధం:** గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామంలో నిర్మించనున్న వివో భవనంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్.నాగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు.అర్వపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో అర్వపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు, మహిళ సంఘాలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిని నాశనం చేసిండ్రు

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి, ఆయుధం:** సింగరేణి సంస్థను సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు. భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని గండ్ర ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు దేవన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పానుగంటి నాగేంద్ర మహదేవ్ కి తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం



**హనుమకొండ, ఆయుధం:** హనుమకొండ మండలం న్యూ శాయంపేటలో గల శివాలయం ప్రధాన పూజారి పానుగంటి నాగేంద్ర మహదేవ్ పురోహిత, అర్చక రంగంలో విశిష్ట సేవలకు గాను తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక (జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ) వారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ నిర్వాహకులు రాష్ట్రస్థాయి పురస్కారాలను శనివారం హనుమకొండలోని టీఎన్జీవో భవన్‌లో అందజేశారు. 15 సంవత్సరాలుగా దేవాలయ అర్చక, పురోహిత రంగంలో ఎంతగానో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను తెలుగు వెలుగు సాహితి వేదిక వారు నాగేంద్ర మహదేవ్ కి తెలుగు వెలుగు సాహితి వేదిక ఫౌండర్, చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ అతిథులతో కలిసి తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన పానుగంటి నాగేంద్ర మహదేవ్ మాట్లాడుతూ... తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇస్తున్న పురస్కారాలకు తనను ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. పురస్కారం రావడానికి సహకరించిన శాయంపేట గ్రామ ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ వలబోజు మోహన్ రావు, రాష్ట్ర అధ్యక్షులు పొడిసెట్టి విష్ణువర్ధన్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.శాంతి కృష్ణ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.



# సీఐ రాఘవేందర్ కు పోపా ఘన సన్మానం

**వరంగల్, ఆయుధం:** పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) ఆధ్వర్యంలో శనివారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సీఐ రాఘవేందర్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఇటీవల పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలకు సహాయ సహకారాన్ని అందించి విద్యార్థుల భవిష్యత్ కు తోడ్పాటు అందించినందుకు గాను ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, పోపా ప్రతినిధులు మాటేటి సంతోష్ కుమార్, అశోక్ కుమార్, దిడ్డి అనిల్ కుమార్, గుండేటి సతీష్, గుండు రవి, రాజు, గోషికొండ సుధాకర్, రాజగోవిందు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ రెడ్ క్రాస్‌కు ద్వితీయ స్థానం

- **ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి అవార్డులు**

**హనుమకొండ, ఆయుధం:** ప్రపంచ రక్తదాత దినోత్సవం (జూన్ 14) సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి రక్తదాన అవార్డుల్లో హనుమకొండ జిల్లా విశేష ప్రతిభ కనబరిచింది. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, అత్యధిక రక్త సేకరణ, రక్తదాతల భాగస్వామ్యం వంటి విభాగాల్లో హనుమకొండ జిల్లాకు చెందిన సంస్థలు, అధికారులు, స్వచ్ఛంద రక్తదాతలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ రక్తకేంద్రం మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ వెల్లడించింది.

హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం, నాణ్యమైన సేవలు అందించడం, రక్త నిల్వలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ కృషికి గుర్తింపుగా "అత్యధిక రక్త సేకరణ చేసిన రక్తకేంద్రం" విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకుంది.

ఈ అవార్డు హనుమకొండ జిల్లాలోని వేలాది మంది స్వచ్ఛంద రక్తదాతల సేవా భావానికి, రక్తదాన శిబిరాలను నిర్వహించిన విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు, రెడ్ క్రాస్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని రెడ్ క్రాస్ పేర్కొంది.

### సంస్థల విభాగంలో రాష్ట్ర స్థాయి అవార్డులు

స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశేష కృషి చేసిన క్రింది విద్యాసంస్థలు రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి.

1. ఎస్.ఆర్. యూనివర్శిటీ, హనుమకొండ
2. కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్), వరంగల్
3. వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, వరంగల్

ఈ సంస్థలు యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించి, పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా సమాజానికి విశేష సేవలందించాయి.

స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశిష్ట సేవలు

4. వరంగల్ పోలీస్ కమిషనరేట్
5. డా. నరేందర్ రెడ్డి, డైరెక్టర్, డాఫోడిల్స్ స్కూల్, హనుమకొండ

### వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర అవార్డులు

6. జి. రామకృష్ణ - అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాత
7. బి. శిరీష్ కుమార్ - అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాత

వీరి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని, యువతకు స్ఫూర్తిదాయకమని రెడ్ క్రాస్ అభినందించింది.

**హనుమకొండ జిల్లాకు గర్వకారణమైన 8 రాష్ట్ర స్థాయి అవార్డులు**

హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు మరియు రక్తదాతల సమిష్టి కృషి ఫలితంగా జిల్లాకు మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు లభించడం విశేషమని జిల్లా పాలకవర్గం పేర్కొంది. ఈ అవార్డులు జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమం ఎంత బలంగా కొనసాగుతోందో తెలియజేస్తున్నాయని వెల్లడించింది.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికైన సంస్థలు, అధికారులు, రక్తదాతలు, రక్తకేంద్ర సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ & ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్, జిల్లా పాలకవర్గ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు.

జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో సహకరిస్తున్న ప్రతి రక్తదాతకు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సేవాభావంతో పనిచేస్తున్న రెడ్ క్రాస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**హనుమకొండ, ఆయుధం:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండ భవానీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పరకాల ఇందిరా మహిళా డెయిరీ కార్యవర్గ సమావేశాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డెయిరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలో సభ్యత్వం నమోదు పెంపు, దామెర లో దాదాపు 10 ఎకరాల భూమి కేటాయించామని, తదితర అంశాలపై చర్చించారు. అలాగే డెయిరీ ఏర్పాటుకు రాష్ట్ర యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు పరకాల ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డెయిరీని అభివృద్ధి చేసుకుందాం అని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. త్వరలో గ్రామాలలో పాల సేకరణ చేపట్టాలని, సబ్సిడీ ద్వారా గేదెలు కొనుగోలు, దాన, గడ్డి సేకరణ చేపట్టాలని అన్నారు. 5 సంవత్సరాలు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ తో ఒప్పందం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అన్నారు.

# సామూహిక వివాహాలు అభినందనీయం

- **వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **శివానందమూర్తి ట్రస్టు 'కళ్యాణమస్తు' గోడపత్రికల ఆవిష్కరణ**




**వరంగల్, ఆయుధం:** వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో శివానందగురు కల్చరల్ ట్రస్ట్, ములుగు రోడ్ ఆధ్వర్యంలో చేపట్టిన కల్యాణమస్తు కార్యక్రమంకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని ప్రాంతాలలో గ్రామ స్థాయి కుల పెద్దలు, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ముందుకు వచ్చి పేదలకు భారంగా మారుతున్న వివాహాలను సమష్టిగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి సామూహిక వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. కల్యాణమస్తు కార్యక్రమం పేదల సంక్షేమానికి దోహదపడే ఆదర్శ కార్యక్రమమని, ఇది ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నాయని ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. శివానందమూర్తి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ.. ఈ నెల 24 వ తేదీన ఉదయం 8 గంటలకు ములుగు రోడ్డు లోని సప్తదాంలో 18 జంటలకు వివాహం చేస్తున్నామని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివాహం కుదుర్చుకొని పెళ్లి చేసుకోవాలనుకునే జంటలు వెంటనే 9848423133 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు ట్రస్ట్ ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు బండారు సాయి నారాయణ, జి. ఉమాశంకర్, మాదారపు సదాశివుడు, డాక్టర్ రవీందర్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# 'బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని శిక్షించాలి'



**జనగామ, ఆయుధం:** ఖమ్మం జిల్లాలో 12ఏళ్ల హిందూ బాలికపై అతి క్రూరంగా అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని వెంటనే ఉరితీసి, బాధిత బాలికకు న్యాయం చేయాలి విశ్వ హిందూ పరిషత్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల భిక్షపతి డిమాండ్ చేశారు. హిందువులపై పెరుగుతున్న దాడులపై మౌనం వీడాలని ఆయన అన్నారు. శనివారం విహెచ్పీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 12ఏళ్ల మైనర్ బాలకిలపై జరిగిన అత్యాచారం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసి సామాజిక వర్గానికి చెందిన హిందూ మైనర్ బాలిక ఒంటరిగా ఉన్న అదును చూసి మహ్మద్ గౌస్ పాషా అనే దుర్మార్గుడు తన గదికి ఎత్తుకువెళ్లి, కాళ్లు చేతులు కట్టేసి, అతి క్రూరంగా మానభంగం చేసి, పాప నోరు తెరిస్తే విషయం బయట పడుతుందనే భయంతో పాప వెన్ను విరిచి, కాళ్లు విరగ్గొట్టి మూడవ అంతస్తు నుండి నేలపైకి విసిరేసి హత్యాకాండకు పాల్పడ్డాడని భిక్షపతి విమర్శించారు. అదృష్టవశాత్తు పాప చావుబతుకుల మధ్య పోరాడుతున్నప్పటికీ జీవచ్ఛవంగా పడివుందని.. మానవత్వం లేని క్రూర మృగంలా మారిన నీచున్ని వెంటనే ఉరితీసి పాపకి న్యాయం చేయాలని విహెచ్పీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

ప్రభుత్వం ఓటు బ్యాంకు మత రాజకీయాలు చేయకుండా గౌస్ పాషా పట్ల తీసుకునే చర్య, ఇకపై బాలికల పట్ల జరిగే అత్యాచారాలకు ముగింపు అయ్యేలా హెచ్చరిక జారీ చేసే విధంగా ఉండాలని అన్నారు. చిన్నారి బాలిక విద్యా బాధ్యతలు ప్రభుత్వమే భరించేలా హామీ ఇవ్వాలని కోరారు. ఇటువంటి దారుణాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, నగర అధ్యక్షుడు అంబటి బాలరాజు, జిల్లా సేవా ప్రముఖ్ బత్తిని శ్రీనివాస్, సంస్కార శిక్షణ ప్రముఖ్ గుర్రం సదన్ రావ్, జిల్లా సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.






# కేజీబీవీలో సక్సెస్ మీట్ కమ్ అడ్మిషన్ మేళా

**సంగెం, ఆయుధం:** వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి)లో శనివారం సక్సెస్ మీట్ కమ్ అడ్మిషన్ మేళా (కాన్‌క్లేవ్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు, జిసిడిఓ ఫ్లోరెన్స్ మేడమ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 10 కెజిబివిలకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు, తల్లిదండ్రులు, పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కెజిబివిలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉత్తమ ఫలితాలు, మౌలిక వసతులు, స్కిల్ ల్యాబ్‌లు, రెసిడెన్షియల్ సౌకర్యాలను వివరించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులకు, విద్యార్థినులకు కెజిబివి అడ్మిషన్లపై అవగాహన కల్పించి, అక్కడికక్కడే మార్గదర్శకత్వం అందించారు. ఈ అడ్మిషన్ మేళాకు సుమారు 215 మంది తల్లిదండ్రులు హాజరై కెజిబివిలలో అందుతున్న ఉచిత విద్య, వసతి, భోజనం మరియు ఇతర ప్రభుత్వ సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా 71 మంది విద్యార్థినులు అడ్మిషన్ల కోసం నమోదు చేసుకున్నారు.

అకడమిక్ రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఇంటర్మీడియట్ లో జిల్లా ఫస్ట్ ర్యాంకర్ కేజీబీవీ సంగెంకు చెందిన లావుడ్య దివ్యను, కెజిబివి సంగెం ఎస్ఎస్సీ టాపర్ సలేంద్ర సహర్షిణిని ఘనంగా సత్కరించారు. కెజిబివిలలో విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను ప్రజలకు చేరువ చేయడంలో ఈ కార్యక్రమం విజయవంతమైన వేదికగా నిలిచిందని తెలిపారు.




# బీసీలకు వాటా వచ్చేదాకా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- **తాటిపాముల వెంకట్రాములు**

**వరంగల్, ఆయుధం:** బీసీల జనాభా నిష్పత్తి ప్రకారము విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బడ్జెట్లో వాటా ఇచ్చేందుకు రాబోయే జనరల్ ఎలక్షన్లలోపు రాజ్యాంగ సవరణ చేసి బిల్లు ఆమోదింపచేసుకునే వరకు బీసీలు విశ్రమించకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శివనగర్ తమ్మెర భవన్ లో ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి బీసీలకు విద్యా ఉద్యోగ చట్టసభలలో రిజర్వేషన్లు లేకుండా అగ్రవర్ణాల పెట్టుబడిదారీ పాలకులు మోసం చేస్తూనేఉన్నారన్నారు.

# 37 సార్లు రక్తదానం



**హనుమకొండ, ఆయుధం;** కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జి.జయరాజు ఇప్పటి వరకు 37 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పోలీసుగా విధులు నిర్వర్తిస్తూనే సామాజిక సేవలో భాగంగా పలువురికి రక్తదానం చేశారు. అంతేకాకుండా దాదాపు 1000 మందికి పైగా రక్తదానం చేయించినట్లు జయరాజు తెలిపారు. చాలా అరుదైన ఓ నెగటివ్ బ్లడ్ 57 ఏళ్ల వయస్సులో కూడా తాను రక్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని జయరాజు పేర్కొన్నారు.




# ఆర్‌బీఐ వడ్డీరేట్లు పెరగొచ్చు!

**జాతీయం, ఆయుధం:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు భారత్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. యుద్ధం ప్రారంభం నాటి నుంచే ద్రవ్యోల్బణ భయాలు ముసురుకోగా.. ఇప్పుడు ఆ ఎఫెక్ట్ నేరుగా కనిపిస్తోంది. ఆహారం, ఇంధన ధరలు పెరిగాయి. దీనికి తోడు ఎల్‌నినో మరింత ప్రభావం చూపనుంది. దేశంలో ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువ ఉండొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. దీంతో ఇప్పటికే మండిపోతున్న ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5 శాతానికి చేరే అవకాశం ఉన్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ గ్లోబల్ మార్కెట్స్ అంచనా వేసింది. ద్రవ్యోల్బణం అదుపునకు ఆర్‌బీఐ వడ్డీ రేట్లు 5075 బేసిస్ పాయింట్ల మేర పెంచొచ్చని అభిప్రాయపడింది. కాగా ప్రస్తుతం 5.25 శాతం వద్ద రెపో రేటు కొనసాగుతోన్న విషయం తెలిసిందే.

యుద్ధ ప్రభావంతో ఇప్పటికే ద్రవ్యోల్బణం 16 నెలల గరిష్ఠానికి చేరిందని ఐసీఐసీఐ బ్యాంక్ గ్లోబల్ మార్కెట్స్ తన నివేదికలో పేర్కొంది. వినియోగదారుల ధరల సూచీ ఏప్రిల్‌లో 3.48 శాతం ఉండగా, మేలో 3.94 శాతానికి చేరింది. ఈ ఏడాదిలో 10 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైతే చిరుధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి తగ్గుముఖం పట్టి నిత్యావసరాల ధరలపై ప్రభావం చూపుతుంది. దీంతో ఆహార ద్రవ్యోల్బణాన్ని మరింత ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బీఐ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉండొచ్చని..ఈ మేరకు వడ్డీరేట్లు 5075 బేసిస్ పాయింట్లు పెరగొచ్చని అంచనా వేసింది. వర్షపాతంపైనే ఆహార ధరలు ఆధారపడి ఉన్నాయని పేర్కొంది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

- **శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు**
- **ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బందులు**
- **చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలు**

**హైదరాబాద్, ఆయుధం:** హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నగరంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

**పలు ప్రాంతాల్లో భారీ వర్షం :**

రాందేవ్ గూడా, మణికొండ, నార్సింగి, లంగర్ హౌస్, హైదర్‌గూడా, అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం ప్రాంతాలను ముంచెత్తింది. మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీ షరీఫ్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, యూసుఫ్ గూడా, సనత్ నగర్, ఫిలిం నగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్ మూసాపేట్ పరిసరాల ప్రాంతాల్లో వాన జోరుగా పడింది. నగరంలోని ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, కవాడీగూడ, బోలక్‌పూర్, గాంధీనగర్, అంబర్‌పేట, బర్కత్‌పురా, కాచిగూడ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడలో వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మూసాపేట, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్ ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీవాన పడింది.

**నీటిలోనే ప్రయాణం**

పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం కారణంగా స్థానికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి చెరువుగా మారింది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రోడ్డుపై నీరు ఉండంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలు నీటిలోనే ప్రయాణించాయి. వర్షపు నీటిని మోటర్ల ద్వారా సిబ్బంది తొలగించారు. షాద్‌నగర్‌లో భారీ వర్షానికి జాతీయ రహదారిపై భారీగా నీరు నిలిచింది. బెంగళూరు హైదరాబాద్ హైవేపై నీరు నిలవడంతో వాహనదారుల ఇబ్బందులు పడ్డారు.

**అధికారులకు సీఎం ఆదేశాలు :**

భారీ వర్షాల దృష్ట్యా సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో హైఅలర్ట్‌గా ఉండాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైడ్రా, విద్యుత్, వాటర్ బోర్డు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా టీమ్స్ మోహరించాలని సూచించారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695